క్లుప్తంగా

నేడు ప్రత్యేక సర్వసభ్య సమావేశం

మానవపాడు: మండల కేంద్రంలోని ఎంపీడీఓ సమావేశ మందిరంలో అమరుల సంస్మరణ దినం పురస్కరించుకొని గురువారం ఉదయం 10.30 గంటలకు ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహిస్తునట్లు ఎంపీడీఓ రమణరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు హాజరుకావాలని కోరారు.

పేదలకు సీఎం సహాయ నిధి వరం

అలంపూర్: పేదలకు సీఎం సహాయ నిధి వరంగా మారిందని ఎమ్మెల్యే డాక్టర్ వీఎం అబ్రహం అన్నారు. వడ్డేపల్లి మండలం రామాపురం గ్రామానికి చెందిన భరత్ కుమార్ రెడ్డి హైదరబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో రూ.50 వేలు మంజూరయ్యారు. ఈ సందర్భంగా అలంపూర్ చౌరస్తాలోని క్యాంపు కార్యాలయంలో ఎల్‌ఓసీని బుధవారం లబ్ధిదారుడికి ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో రాజోలి ఎంపీటీసీ షాషవలి, రషీద్, ముగేన్న తదితరులు ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

గద్వాల అర్బన్: బీసీ స్టడీ సర్కిల్‌లో గురుకులం ఉపాధ్యాయ పరీక్షల కోచింగ్‌కు స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీలో 60 శాతం పైగా మార్కులు సాధించిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ నిరుద్యోగ అభ్యర్థులు స్టడీ సర్కిల్‌లో దరఖాస్తులను అందజేసి తరగతులకు హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాల కోసం జిల్లా కేంద్రంలో పాత ఎల్‌ఐసీ ఆఫీసులోని బీసీ స్టడీ సర్కిల్‌లో సంప్రదించాలని తెలిపారు.

కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

అయిజ: మండలంలోని ఉత్తనూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఆ పార్టీ మండల అధ్యక్షుడు జయన్న ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా రంగన్న, బీసీసెల్ అధ్యక్షుడిగా పరమేష్, ఎస్సీసెల్ అధ్యక్షుడు రమేష్, యూత్ అధ్యక్షుడిగా వెంకటేష్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు జయన్న నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజు, బడే సాబ్, రాముడు, శేషన్న, లింగన్న, ఏసన్న, తిరుమల్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

అలంపూర్ రూరల్: మండలంలోని భీమవరంలో మన ఉరు– మనబడి కార్యక్రమంలో చేపట్టిన అభివృద్ధి పనులను బుధవారం ఎంపీడీఓ గోవిందరావు పరిశీలించారు. ఈ సందర్భంగా పనులను నాణ్యవంతంగా చేపట్టాలని సూచించారు. అదేవిధంగా గ్రామంలోని అమృత్ సరోవర్ చెరువు దగ్గర ఏర్పాటు చేసిన యోగా దినోత్సవంలో పాల్గొని యోగా ఆసనాలు వేశారు. అనంతరం శింగవరం, కాశీపూర్ గ్రామాల్లో నర్సరీలను సందర్శించి నిర్వాహకలకు పలు సూచనలను, సలహాలను అందజేశారు. ఆయన వెంట భీమవరం సర్పంచ్ ఎల్లమ్మ, హెచ్‌ఎం జాన్సన్, పంచాయతీ కార్యదర్శి నాగేంద్రమ్మ, గ్రామస్తులు ఉన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

గద్వాల రూరల్: సీఎం కేసీఆర్ ఇచ్చిన ఇచ్చిన హామీ మేరకు ఆర్యవైశ్యుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు కోరారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ వల్లూరు క్రాంతికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బాలస్వామి, నరహరి శ్రీనివాసులు, ఆలూరు రాము, బిలకంటి సురేష్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ క్లాస్ రూం ప్రారంభం

ధరూరు: మండలంలోని అల్వలపాడు ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూంను సర్పంచ్ వీరన్న గౌడ్, హెచ్‌ఎం సరిత బుధవారం ప్రారంభించారు. విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ క్లాసల ద్వారా విద్యా పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. బాగా చదివి ప్రయోజకులు కావాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ విడుదల

గద్వాల అర్బన్: ఈ నెల 26న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కామ్రెడ్ డీవీ కృష్ణ ప్రథమ వర్ధంతి సభ నిర్వహిస్తునట్లు ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కృష్ణ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని స్థానిక కార్యాలయంలో దీనికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవతం చేయాలని కోరారు.

రైతుబంధుకు దరఖాస్తు చేసుకోండి

అయిజ : కొత్తగా పాస్‌పుస్తకాలు వచ్చిన రైతులు రైతుబంధు పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి శంకర్‌లాల్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. జూన్ 16 2023 వరకు పాస్ పుస్తకాలు పొందిన వారు అర్హులు అని పేర్కొన్నారు. దరఖాస్తుతోపాటు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్ సమర్పించాలని సూచించారు.


మానవపాడు జల్లాపురంలో..


గట్టులో యోగా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్


అయిజ వీఆర్ పాఠశాలలో..


ధరూరు మండలం రేవులపల్లిలోని జెన్‌కో పాఠశాలలో..

యోగాతో ప్రశాంతత

- ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

గద్వాల క్రైం: యోగాతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని జిల్లా జడ్జి అన్నీ రోజ్ క్రిస్టియన్, ఇన్‌చార్జ్ వైద్యాధికారి శశికళ అన్నారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జిల్లా కోర్టు, వైద్యాశాఖ కార్యాలయ ఆవరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మానసిక ఒత్తిళ్లు.. నిలకడ లేని ఆలోచనల నుంచి విజయం సాధించాలంటే యోగాతోనే సాధ్యమన్నారు.

గద్వాల అర్బన్: ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సంపత్ కుమార్ యోగాసనాలు చేశారు.

అలంపూర్: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తోందని జూనియర్ సివిల్ కోర్టు జడ్జి కమలాపురం కవిత అన్నారు. పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టులో అంతర్జాతీయ యోగా దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. యోగాతో బీపీ, షుగర్ వంటి వ్యాధులను నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ మహేందర్, న్యాయవాదులు ఆంజనేయులు, కిషన్ రావు, వెంకటేష్, మధు, గజేంధర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

అలంపూర్ రూరల్: మండలంలోని క్యాతూర్ పీహెచ్‌సీ సంబంధించిన ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్తలు యోగా ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా సూల్తానపూర్‌లో ఆసనాలు వేయించారు.

శాంతినగర్: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్, తిమ్మాజిపల్లి ప్రభుత్వ పాఠశాలలో బీజేపీ నాయకులు విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పించారు. జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు యోగా ఆకారంలో కూర్చొని ఆకట్టుకున్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రవీంద్ర పాల్గొన్నారు.

గట్టు: మండల కేంద్రంలోని నేతాజీ చౌక్ దగ్గర యోగా కేంద్రాన్ని సర్పంచ్ ధనలక్ష్మి ప్రారంభించారు. కార్యక్రమంలో యూనాని వైద్యాధికారులు కమ్రినిస్సా బేగం, సురేఖ, దోమ వీరన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

అయిజ: మండల కేంద్రంలోని వీఆర్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి యోగా ఆసనాలు చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నరసింహయ్యశెట్టి, బింగిదొడ్డి కృష్ణ, ప్రదీప్‌స్వామి, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్‌గౌడ్, అంజి, పాల్గొన్నారు.

ధరూరు: మండలలోని రేవులపల్లిలోని పీజేపీ క్యాంపులో ఉన్న జెన్‌కో డీఏవీ పాఠశాలలో యోగా, మ్యూజిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం యాదవరెడ్డి, రామసుబ్బారెడ్డి, శెట్టి అమరేష్, పీఈటీ రవి, పాల్గొన్నారు.

రాజోళి: మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో వైద్య సిబ్బందితో కలిసి యునానీ వైద్యురాలు జ్యోత్స్నదేవి యోగా చేశారు. ప్రతి వ్యక్తి దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని, దాని వల్ల మానసిక ఒత్తిడి తగ్గి, శారీరక పటుత్వం వస్తుందన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉండవెల్లి: మండలంలోని కలుగోట్ల కస్తూర్బా పాఠశాల, బొంకూరు జెడ్పీహెచ్‌ఎస్‌లో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పీఈటీ అరుణ తారా, ట్రైనర్ మంజునాథ్, హెచ్‌ఎం కామేశ్వరి, పాల్గొన్నారు.

మానవపాడు: మండలంలోని జల్లాపురం, చెన్నిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, కేజీబీవీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్, మాధవిల, ఎస్ఓ అనురాధల ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగా ఆసనాలు వేయించారు. యోగాతో చదువుపై ఏకాగ్రత పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

కేటీదొడ్డి: మండలంలోని కొండాపురంలో బీజేపీ మండల అధ్యక్షుడు మహనంది రెడ్డి యోగా ఆసనాలు వేయించారు.

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలంలోని వేములలో బీజేపీ మండల అధ్యక్షుడు జగదీష్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు.

మల్దకల్: మండలంలోని పలు చెరువుల వద్ద ఉపాధి కూలీలతో కలిసి డీఆర్‌డీఓ ఉమాదేవి యోగా ఆసనాలు వేశారు. మల్దకల్, ఎల్కూరు, అమరవాయి పాఠశాలలో విద్యార్థులు ఆసనాలు వేశారు. కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు రామాంజనేయులుగౌడ్, నర్సిహులు గౌడ్ విద్యార్థులతో ఆసనాలు చేయించారు.


గద్వాలలో యోగా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా జడ్జి, వైద్య సిబ్బంది


అలంపూర్‌లోని జూనియర్ సివిల్ కోర్టులో..


సుల్తానాపూర్‌లో పాల్గొన్న విద్యార్థులు


రాజోలిలో యోగా చేస్తున్న వైద్య సిబ్బంది


జల్లాపురంలో..


బొంకూరులో..


శాంతినగర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో యోగా ఆకారంలో కూర్చుని ప్రదర్శన ఇస్తున్న విద్యార్థులు


వేములలో యోగా చేస్తున్న బీజేపీ నాయకులు


గద్వాలలో యోగా ఆకారంలో ప్రగతి విద్యానికేతన్ విద్యార్థులు


పాల్వాయిలో అవగాహన కల్పిస్తున్న డీఆర్‌డీఓ ఉమాదేవి


ప్రియదర్శిని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో..

వైభవంగా ఆధ్యాత్మిక దినోత్సవం


పాగుంట లక్ష్మీవేంకటేశ్వర ఆలయం..

మల్దకల్: తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆదిశిలా క్షేత్రమైన స్వయంభు లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ ప్రహ్లాద రావు, ఈఓ సత్యచంద్రారెడ్డి, అర్చకులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక హోమాలు నిర్వహించారు. అలాగే ధూప దీప నైవేద్యాలకు ఎంపికైన వివిధ ఆలయాలకు చెందిన 9 మంది అర్చకులకు నియామక పత్రాలు అందజేశారు. అనంతరం ఆలయ సమీపంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో గ్రంథాలయ జిల్లా చైర్మన్ జంబురామన్‌గౌడ్, గద్వాల మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్‌గౌడ్, ఎంపీపీ రాజారెడ్డి, విజయ్‌కుమార్, జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి, వైస్ ఎంపీపీ పెద్దవీరన్న, పాల్గొన్నారు.

పాగుంట ఆలయంలో ..

కేటీదొడ్డి: మండలంలోని పాగుంట లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గద్వాల: నడిగడ్డ ఇలవేల్పు జమ్ములమ్మ ఆలయంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంకుమార్చన, హోమాలు చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ సతీష్‌కుమార్, కౌన్సిలర్లు శ్రీను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ఆందోళన

గట్టు: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం డబ్బులను వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన నిర్వహించారు. డబ్బులను ఎందుకు వసూళ్లు చేస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం కుల వృత్తుల వారికి రూ.లక్ష ఆర్థికసాయం అందజేసేందుకు నిర్ణయించిందని దీంతో కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం తహసీల్దార్ కార్యాలయానికి వస్తే, ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు డబ్బులను వసూలు చేస్తున్నారంటూ బీఆర్‌ఎస్ నాయకులు మండి పడ్డారు. తహసీల్దార్ జూబేర్ అహ్మద్, డిప్యూటీ తహసీల్దార్ రవికుమార్‌లను కలిసి డబ్బులను వసూలు చేస్తున్న వారిని గుర్తించి, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యాయల సిబ్బంది ఎవరైనా డబ్బులను డిమాండ్ చేస్తే తన దృష్టికి తీసుకు రావాలని, వారిపై తప్పని సరిగా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తెలిపారు.


తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ప్రొ. జయశంకర్‌కు ఘన నివాళి


ధరూరు ఎంపీడీఓ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న నాయకులు

ధరూరు: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ మీటింగ్ హాల్‌లో ప్రొ. జయశంకర్ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నజీమున్నీసా బేగం, ఎంపీడీఓ ఎండీ జబ్బార్‌లు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీఓ కృష్ణ మోహన్, సీనియర్ అసిస్టెంట్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

గట్టు: తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొ. జయశంకర్ వర్ధంతిని బల్గెరలో నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి జెడ్పీటీసీ బాసు శ్యామల, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు బల్గెర హనుమంతులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రూపవతి, కార్యదర్శి సురేష్, ఉప సర్పంచ్ హనుమంతు, ఏఈఓ వంశీ, నాయకులు బాసు నాయుడు, రాజగోపాల్, బాసు గోపాల్, డీఆర్‌నాయుడు, రాజు, రాముడు, అలీబాషా, తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయిలో విద్యార్థుల ప్రతిభ

మల్దకల్: హైదరాబాదులో బుధవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ గ్రాండ్ ఫినాలేలో అమరవాయి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటారు. విద్యార్థులకు, గైడ్ టీచర్‌కు ప్రశంసా పత్రాలతో పాటుగా ట్యాబ్‌లను అందజేశారు. అమరవాయి ఉన్నత పాఠశాల విద్యార్థులు రూపొందిన ప్రాజెక్టు 5వ స్థానంలో నిలిచినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. నలుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.18 వేలు విలువ చేసే ట్యాబ్‌లను, గైడ్ టీచర్ జానకమ్మ కూడా ట్యాబ్‌ను అందించారు. జిల్లా విద్యాధికారి సిరాజుద్దీన్, జిల్లా సైన్స్ ఆఫీసర్ భాస్కర్ పాపన్న, ఇన్‌చార్జ్ ఎంఈఓ కొండారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు.

చికిత్స పొందుతూ ఉద్యోగి మృతి


నీల శేఖర్(ఫైల్)

అయిజ/రాజోళి: మండలంలోని బింగిదొడ్డి గ్రామ సబ్ స్టేషన్‌లో ఔట్ సోర్సింగ్‌లో పని చేస్తున్న రాజోళి మండల కేంద్రానికి చెందిన ఓంకారం కుమారుడు శేఖర్‌నీల శేఖర్(28) అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో బాధిత కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడి తల్లి శశికళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రాజోళి హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు పోలీసులు తెలిపారు.

అదుపుతప్పిన ఆటో : డ్రైవర్‌కు గాయాలు

మానవపాడు: మండలంలోని జాతీయ రహదారిపై ఆటో అదుపు తప్పి డ్రైవర్‌కు గాయాలైన ఘటన బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... కర్నూల్‌కు చెందిన శివ ఆటోలో పండ్ల లోడ్‌తో గద్వాలకు వెళ్తున్నాడు. మార్గమధ్యలో మానవపాడు శివారు ప్రాంతంలో ఆటో అదుపు తప్పింది. డ్రైవర్ శివకు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

బీమా చెక్కు అందజేత

గద్వాల క్రైం: అనారోగ్యంతో మరణించిన ఏఆర్ ఎస్ఐ యాదయ్య కుటుంబ సభ్యులకు బుధవారం ఎస్పీ సృజన రూ. 3.96 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యుల యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఇతర బెనిఫిట్స్ త్వరలో అందిస్తామని హామీ ఇచ్చారు.

జీతం ఇప్పించండి సారూ..

గట్టు: ఏడాది కాలంగా గ్రామ సేవకురాలిగా విధులు నిర్వర్తించానని మూడేళ్లు గడుస్తున్నా ఇప్పటికీ జీతం ఇవ్వలేదని మేకల నాగమ్మ బుధవారం ఎంపీపీ విజయ్‌కుమార్‌తో కలిసి తహసీల్దార్ జూబేర్ అహ్మద్‌కు ఫిర్యాదు చేసింది. విన్నవించింది. వంతుల వారిగా 2019–20 సంవత్సరంలో చాగదోన గ్రామ సేవకురాలిగా పని చేశానని నాకు సంబంధించిన జీతం డబ్బులను అదే గ్రామానికి చెందిన కరుణాకర్(గ్రామ సేవకుడు) ఖతాలో జమ చేశారని ఆవేదన వ్యక్తం చేసింది. కరుణాకర్ డబ్బులు ఇవ్వకపోవడంతో గతేడాది హెచ్‌ఆర్సీని సంప్రదించి లిఖిత పూర్వక ఫిర్యాదు చేశానన్నారు. జీతం డబ్బుల కోసం తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదంటూ ఆమె వాపోయారు. దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హామీ ఇచ్చారు.

భక్తిశ్రద్ధలతో పోలమ్మ దేవర

ధరూరు: మండలంలోని గుడ్డెందొడ్డిలో బుధవారం పోలమ్మ అవ్వ దేవర ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగ్లళ్ల రంజిత్ కుమార్ సతీమణి సాహితి, మహిళా జిల్లా నాయకురాలు రేణుక, జిల్లా కన్వీనర్ బుచ్చిబాబులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. నడిపి హుజూరన్న ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్, ఆలూరు వెంకట్రాములు, గోవిందు, బలరాం నాయుడు, జమ్మన్న, జగదీష్, రాజు, అడివి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

మల్దకల్: సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ సమావేశ హాల్‌లో ఎంపీపీ రాజారెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ముందుగా ఎంపీడీఓ కృష్ణయ్య ఎజెండాలోని అంశాలను చదివి సభ్యులకు వినిపించారు. వ్యవసాయానికి సబంధించిన నివేధికను ఏఓ రాజశేఖర్, వైద్య ఆరోగ్యం డాక్టర్ స్వరూపరాణి, విద్యాశాఖ ఎంఈఓ కొండా రెడ్డి, శిశుసంక్షేమం సీడీపీఓ కమలాదేవి మహిళా సమాఖ్య ఏపీఓ సాంబశివుడు, పశువైద్యం డాక్టర్ వినయ్‌కుమార్, ఉపాధిహామీ ఏపీఓ స్వామి, తమ శాఖల ప్రగతి నివేదికను అధికారులు చదివారు. నాగర్‌దొడ్డిలో మిషన్ భగీరథ ట్యాంకులలో తాగు నీరు కలుషితంపై కావడంపై ఎమ్మెల్యే ఏఈ పరమేష్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉలిగేపల్లి, పాల్వాయి, నేతువానిపల్లి, వితలాపురం గ్రామాలలో నెలకొన్న విద్యుత్ సమస్యను సర్పంచ్‌లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆయా గ్రామాల్లో విద్యుత్ సమస్య రాకుండా చూడాలని ఏఈ దుర్గప్రసాద్‌కు సూచించారు. సమావేశంలో గ్రంథాలయ జిల్లా చైర్మన్ జంబురామన్‌గౌడ్, గద్వాల మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్‌గౌడ్, ఎంపీపీ రాజారెడ్డి, జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి, వైస్ ఎంపీపీ పెద్దవీరన్న, మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

డ్రాగన్ ఫ్రూట్ సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం

శాంతినగర్: ఉద్యానవన పంట అయిన డ్రాగన్ ఫ్రూట్‌ను రైతులు సాగుచేస్తే ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం లభిస్తుందని ఎంపీడీఓ రవీంద్ర అన్నారు. బుధవారం ఎంపీడీఓ అధ్యక్షతన వడ్డేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు ఈజీఎస్ పథకం ద్వారా అర ఎకరం వరకు మొక్కలు, ఫర్టిలైజర్ సరఫరా చేస్తామని, మూడేళ్లపాటు నిర్వహణ ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని వివరించారు. ఆయా గ్రామాల రైతులకు అవగాహన కల్పించాలని కార్యదర్శులకు సూచించారు. చిన్న సన్నకారు రైతులకు మాత్రమే ప్రభుత్వ ప్రోత్సాహం వర్తిస్తుందన్నారు. ఏపీఓ విజయలలిత, టెక్నికల్ అసిస్టెంట్ రాఘవేంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

వైభవంగా ఆరాధనోత్సవాలు

అయిజ: ప్రతి ఒక్కరూ నైతిక విలువలు పెంచుకుని జాతీయ సమైక్యతాభావం కలిగి ఉండాలని గుడికల్ పీఠాధిపతి గురుగాజి హుస్సేన్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం రాత్రి గుడికల్ అల్లిపీర స్వాముల వారోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే ఒత్తిడులను ఆధ్యాత్మిక చింతనతోనే దూరం చేసుకోవచ్చన్నారు. అనంతరం భక్తి గీతాలాపన, భజనలు చేశారు. ఆరాధనోత్సవాలు ముగింపు సందర్భంగా గంధ మహోత్సవంతో గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అదేవిధంగా ఆంధ్ర ప్రదేశ్, కర్నాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు నిర్వాహకులు భోజన వసతి కల్పించారు.

కలెక్టర్‌కు వినతి

రాజోళి: మండలంలోని పెద్ద తాండ్రపాడు గ్రామ పంచాయతీలో అనుబంధంగా ఉన్న చింతల్ క్యాంపు గ్రామస్తులు తమ గ్రామాన్ని నూతన పంచాయతీగా చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతికి వినతి పత్రం అందచేశారు. మంగళవారం రాత్రి కలెక్టర్‌ను కలిసి విన్నవించారు. గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌కు సన్మానం

శాంతినగర్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పోషయ్యను కళాశాల అధ్యాపకులు బుధవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కరుణ, వైస్ చైర్మన్ సుజాత, రామ్మోహన్, శివనారాయణ పాల్గొన్నారు.

విద్యుత్ బకాయిలు చెల్లించండి

మానవపాడు: పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బిల్లులు చెల్లించాలని ఏడీఈ సయ్యద్ చిన్న మక్బూల్ కోరారు. బుధవారం మానవపాడ, కొర్విపాడు గ్రామాలలో తనిఖీలు చేశారు. అక్రమంగా విద్యుత్‌ను వినియోగిస్తున్న నలుగురిపై కేసులు నమోదు చేశారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

మానవపాడు: 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆర్ఐ రజానీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గోకులపాడు, చెన్నిపాడు, మద్దూరు, పెద్ద పోతులపాడు, చిన్నపోతులపాడు, కొర్విపాడు, ఎ.బుద్ధిపాడు, మానవపాడు, అమరవాయి గ్రామాలలో తనిఖీ చేసి బీఎల్‌ఓలకు సలహాలు అందజేశారు.

అసత్య ప్రచారం చేస్తే చర్యలు

శాంతినగర్: వడ్డేపల్లి మండల పరిధిలోని ఆయా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వ సిలబస్ ప్రకారం బోధించుటకు మాత్రమే అనుమతులున్నాయని, సీబీఎస్‌ఈ సిలబస్ చెబుతామని అసత్య ప్రచారాలు చేస్తే చర్యలు తీసుకుంటామని ఎంఈఓ నరసింహులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అయిజ మండలంలోని మాస్టర్ మైండ్స్ పాఠశాల, వెంకటాపురం స్టేజిలోని భారత్‌మోడల్ స్కూల్‌కు ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేవని ఎంఈఓ తెలిపారు. రాజోళి మండలం మాన్‌దొడ్డి గ్రామంలో శ్రీసత్య పాఠశాలకు ప్రస్తుతం అనుమతులు నిలిపివేశామని పేర్కొన్నారు. ఆయా పాఠశాలల గుర్తింపు పత్రాన్ని చూసిన తరువాత పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు.